విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 04 మే 2024 8 పేజీలు

వైసీపీ అధికారంలోకి వస్తేనే

సంక్షేమ పథకాల అమలు

కనిగిరి సభలో సీఎం జగన్మోహన్‌రెడ్డి

- వలంటీర్లతో పింఛను ఇంటికే అందివ్వటం కోసం తొలి సంతకం
- 2014లో ఇచ్చిన ఒక్క హామీని చంద్రబాబు నెరవేర్చలేదని ఎద్దేవా

విశాలాంధ్ర-కనిగిరి : జగన్ అధికారంలోకి వస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు జరుగుతాయని లేకుంటే అవన్నీ ఆగిపోతాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరిలో మేమంతా సిద్ధం బహిరంగ సభ చర్చి సెంటర్లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ అధికారంలో ఉంటేనే అమ్మబడి, చేయూత, సున్నా వడ్డీ, కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం, వాహన మిత్ర నుంచి వైసిపి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు యధావిధిగా అమలు జరుగుతాయని వివరించారు. అవినీతి లంచాలు వివక్ష లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందించమని పేర్కొన్నారు. 59 నెలల్లో ఎన్నో విప్లవాలు తీసుకువచ్చామని తెలిపారు. చంద్రబాబు పాపిష్టి కళ్లు అవ్వాతాతల మీద పడ్డాయని, పింఛన్‌లు ఇంటికి రావడం ఆపేశాడని తిరిగి జగన్ జులై 4వ తేదీన ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటి సంతకంతో వాలంటీర్లను ఏర్పాటు చేసి అవ్వా తాతలకు ఇంటి వద్ద పించను పంపిణీ చేసేలా చొరవ తీసుకుంటానని అన్నారు. తెదేపా హయాంలో బాబు 39 లక్షల మందికే పింఛన్ ఇచ్చాడు. మీ బిడ్డ జగన్ 66 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాడని వివరించారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు 2014లో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదని చంద్రబాబు అధికారంలోకి మిగతా 2 లో ...

జగన్ ప్రభుత్వంలో రైతన్నకు ఉరి తాళ్లే..

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన
- వెలిగొండ ప్రాజెక్టుతో సాగునీరు, తాగునీరు
- మార్కాపురం జిల్లా ఏర్పాటు
- మహిళా అభివృద్ధి బాధ్యత నాది

విశాలాంధ్ర-పొదిలి : జగన్ ప్రభుత్వంలో రైతన్నలకు భూమి యాజమాన్య హక్కులచట్టం తీసుకువచ్చారని, దీంతో రైతన్నలకు ఉరితాడులే మిగిలాయని టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం పొదిలి పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్లో మహాసభలో పాల్గొని మాట్లాడారు. రైతన్నల భూమి ఆస్తుల స్వతహాగా అమ్ముకొనే హక్కు లేకుండా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ లను జిరాక్స్ కాపీలను లబ్ధిదారులకు ఇచ్చి ఆ భూములను కూడా తాకట్టు పెట్టుకునేందుకు జగన్ సిద్ధమయ్యాడని, జగనన్నకు మీ ఓటు వేస్తే రైతన్నలకు ఉరితాళ్లే మిగులుతాయి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మెగా డీఎస్సీ ప్రకటిస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్నలకు సాగు తాగునీరు అందించి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించి తొలి సంతకం దాని మీదనే పెడతామని హామీ ఇచ్చారు. బాబు మాట్లాడుతూ ఉంటే కార్యకర్తలు నాయకులు మహిళలు విక్టరీ గుర్తు చూపుతూ కేరింతలు కొట్టారు. 50 సంవత్సరాలు నిండిన ముస్లిం మైనార్టీలకు 4000 రూపాయలు పెన్షన్ అందజేస్తామని,వారికి 4 శాతం రిజర్వేషన్ కల్పస్తామని అన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే ఒక్కొక్కరికి 15 వేల రూపాయలుచొప్పున అందజేస్తామన్నారు. రైతులకు ఆర్థిక నిధి కింద ఒక్కో రైతుకు సంవత్సరానికి 20,000రూ అందజేస్తామని, మహిళా సోదరీమణులకు నెలకు 1500 రూపాయలు చొప్పున అందజేసి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. మా చెల్లెమ్మలు కష్టపడకుండా సంవత్సరానికి మూడు గ్యాస్ మిగతా 2 లో ...

ముత్తుముల, మాగుంట మంచివారు ఆదరించండి

గిద్దలూరు సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

- వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- సాగు నీరు, తాగునీరు అందిస్తాం
- గిద్దలూరును పర్యాటక కేంద్రంగా చేస్తాం
- ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి
- మరోసారి తప్పు చేసి జగన్‌ను గెలిపించకండి.
- పవన్ రాకతో గిద్దలూరు టీడీపీలో జోష్

2లో

- విశాలాంధ్ర, గిద్దలూరు

అధిష్టానం దృష్టికి 'చెవిరెడ్డి' పంచాయితీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైసీపీలో ఓ విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది. ధనం పంచడమే రాజకీయం చేయడం అని భావించే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా తీసుకురావడం వైకాపాలో అసంతృప్తి పూర్తిగా నిండుకుని ఉంది. మొదట ఎంతైనా ఖర్చు పెడతా అని చెప్పిన చెవిరెడ్డి ఆతరువాత నేను పంచేది ఇంతే అంటూ ఎమ్మెల్యే అభ్యర్థుల ముందు మొండికేస్తుండటం వివాదాలకు కారణంగా మారుతోంది. అదేమంటే జగన్‌తో ఉన్న పరిచయం కారణంగా బాలినేని వంటి సీనియర్లు కూడా చెవిరెడ్డిని ఏమీ అనలేక, జగన్‌కు చెప్పలేక కింద మీద అవుతుంటే శింగరాయకొండ మండలం నాయకులు మాత్రం ముఖం మీదే కుండ బద్దలు కొట్టారు. నువ్వు ఎంపీగా పనికిరావంటూ తేల్చేశారు. కేవలం చెవిరెడ్డి వల్లనే ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో వైకాపాకు నష్టం వాటిల్లుతోందని బహిరంగంగానే మాట్లాడారు. దీనితో ఆగ్రహం తెచ్చుకున్న చెవిరెడ్డి నేరుగా జగన్ కార్యాలయానికి ఫిర్యాదు చేసినా ప్రయోజనం కనిపించలేదు... ఎన్నికలు సర్దుకు పోవాలంటూ హితోపదేశం మాత్రమే లభించింది.

అత్యంత ఆసక్తికలిగించే ఈ వ్యవహారం వైసిపి నేతలే షేర్ చేసుకుంటూ కడుపుబ్బ నవ్వుకుంటున్నారని సమాచారం. చెవిరెడ్డి భాస్కరరెడ్డి చంద్రగిరి నియోజకవర్గం,

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ముఖ్యుడు. ఇంతవరకే జిల్లానేతలకు పరిచయం. బాలినేనిని మాత్రమే తమ నేతగా భావించే నాయకులు జిల్లా వ్యాప్తంగా ఉన్నారు. అయితే బాలినేని కంటే భిన్నంగా వెళుతూ తనదే ఈరాజ్యమంటూ పెత్తనం చేస్తున్న చెవిరెడ్డిని ఏమాత్రం సహించలేకపోతున్నారు. ఈ ఆగ్రహావేశాల వల్లనే చెవిరెడ్డి రాక మునుపే ఒంగోలు నియోజకవర్గంలో చెవిరెడ్డికి వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. ఎర్రచందనం స్మగ్లరు అంటూ పెద్దగా ప్రచారం చేశారు. అయితే బాలినేని జోక్యం చేసుకుని వాటన్నింటినీ సర్దుబాటు చేశారు. అయితే ఎన్నికల సమయంలో కూడా కాంట్రాక్టర్‌లాగానే ప్రవర్తిస్తున్నారంటూ వైసిపి నాయకులు కొద్ది కాలంగా

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- నువ్వెక్కడి ఎంపీ అభ్యర్థివయ్యా బాబూ..
- ఈయన కోసం పనిచేయం
- శింగరాయకొండ నేతల ఆక్రోశం
- అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లిన నేతలు
- సర్దుకు పోవాలని పార్టీ పెద్దల హితవు..?

గొణుగుతున్నారు. చెవిరెడ్డి ఏ ఓటరును కలవడు... కనీసం దండం పెట్టడు.... ఏ నియోజకవర్గంలోనూ ప్రచారం చేయడ... ఆత్మీయ సమావేశాలంటూ కుండలకు కుండలు అన్నం వండి వారుస్తారు. కానీ ఆ ఆత్మీయ సమావేశాలు కూడా జిల్లాలో పెద్దగా సక్సెస్ కాలేదు. దీనితో ప్రచార పూర్తి బాధ్యతలు ఎమ్మెల్యే అభ్యర్థుల మీదే ఉంది. వాస్తవానికి మాగుంట పార్టీ మారడం, కొండెపి నియోజకవర్గంలో వైకాపాకు కొంత మైనస్. అయితే ఆమైనస్‌ను రాష్ట్రవ్యాప్తంగా పేరున్న చెవిరెడ్డి తన ప్రచారంతో కవర్ చేస్తారని అక్కడ మిగతా 2 లో ...

కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండల వైసీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో శుక్రవారం జరిగిన సమావేశంలో కొండేపి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఎన్నికల యుద్ధానికి అందరూసన్నద్ధం కావాలని ఏమరుపాటుతో ఏ చిన్న పొరపాటు జరిగినా ఐదేళ్లు బాధపడాల ని అన్నారు నేటినుండి నుంచి నాయకులు కార్యకర్తలు ఇంటిల్లిపాది గడప గడపకు వెళ్లి ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి వెణు ముఖాఅని అన్నారు. కార్యకర్తల సేవలు ఎన్నటికీ మరిచిపోనని తెలిపారు. 2024 మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లండి తెలిపారు. టీడీపీ హామీలు తీర్చలేని హామీలని అవిప్రజలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. చేసినవి, చేయబోయేవి 2019, 2024 రెండు మేనిఫెస్టోలు చూపుతూ మాట్లాడిన దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రావటం ఖాయంఅని మళ్లీముఖ్యమంత్రిగా జగనన్న వైజాగ్‌లో ప్రమాణ స్వీకారం చేయటం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి పటేలు సలీము పి.మాధవరావు మసనం వెంకట్రావు మండలం లోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక ఐటీసీ వద్ద దామచర్ల క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి దామచర్ల సత్య సమక్షంలో టిడిపిలోకి భారీ చేరికలు జరిగాయి. జరుగుమల్లి హరిజనవాడకు చెందిన సుమారు 150 కుటుంబాల వారు, నర్సింగోలు గ్రామంలో 25 కుటుంబాల వారు, శుక్రవారం వైఎస్ఆర్పి నుండి తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పార్టీ కండవాలు కప్పి తెలుగుదేశం లోకి ఆహ్వానించారు. సత్య మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు అభివృద్ధికి వినాశనానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. వైకాపా ప్రభుత్వం తీరుతో అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారని మళ్ళీ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నరేంద్ర మోదీ చంద్రబాబు నాయుడు రాష్ట్రం బాగుపడాలని మంచి ఆలోచనతో ఎన్డీఏ కూటమిగా ఏర్పడి కూటమిగా ఏర్పడ్డారన్నారు.

సంక్షేమ పథకాల అమలు

(మొదటిపేజీ తరువాయి)

వస్తే చంద్రముఖి నిద్రలేస్తుందని అన్నారు. రైతన్నలకు, పొదుపు సంఘాలకు రుణాలు మాఫీ, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి, ఇంటికొక ఉద్యోగం, బీసీ సబ్ ప్లాన్,చేనేత రుణాలు... వంటివి ఒక్క హామీ నెరవేర్చరా.. ప్రజలను ఉద్దేశించి అడిగారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల్లో అవ్వ తాతల పించను ఎత్తేశారని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అమల్లోకి వస్తే పథకాలు యథావిధిగా అమలు అవుతాయని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణను దీవించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. బహిరంగ సభలో సీలింగ్ ఫ్యాన్ గుర్తును చూపించి కచ్చితంగా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే బటన్ నొక్కమని కోరారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్,రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్తుముల, మాగుంట మంచివారు ఆదరించండి

గిద్దలూరు సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-గిద్దలూరు : వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి గిద్దలూరు నియోజకవర్గంకు సాగు నీరు తాగు నీరు అందించే భాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందని అలాగే యువత కు ప్రాధాన్యతను ఇచ్చే ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే భాధ్యత తాము తీసుకుంటామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్వహించిన ఎన్డీయే కూటమి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని ఉద్వేగ పూరిత ప్రసంగాన్ని చేసి ప్రజలను ఓటర్లను ఉత్తేజ పరిచారు. ఈ బహిరంగ సభ కు మండుటెండ ను సైతం లెక్క చేయక ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండు టెండ లో సైతం ప్రజలు టీడీపీ జనసేన బీజేపీ జెండాల ను ధరించి కేరింతలు కొట్టారు. పవన్ కళ్యాణ్ వేదిక మీద కు చేరుకోగానే అశేష జనవాహిని లో ఉత్తేజం ఉరకలు వేసి జెండాలు ఊపుతూ కేరింతలు కొట్టారు. దాంతో పవన్ కళ్యాణ్ జన వాహినిని చూసి ఉత్తేజ భరితుడై తన ప్రసంగాన్ని ప్రారంభించారు. పశ్చిమ ప్రకాశం పరిస్థితులు తన కు బాగా తెలుసని తన తండ్రి కనిగిరి ఒంగోలు ప్రాంతాల్లో ఉద్యోగ భాధ్యత లు నిర్వహిస్తున్న సమయంలో తాను కూడా ఆయా ప్రాంతాల్లో పెరిగి కష్ట సుఖాలను తెలుసుకున్నానన్నారు. గిద్దలూరుకు సమీపంలో నల్లమల అడవులు సహజ వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకొని పరిశ్రమలు ఏర్పాటు చేద్దామన్న ఆలోచన ఎవరికి రాలేదన్నారు. మహిళల కు యువత వారి కాళ్ల మీద వాళ్ళు నిలబడేందుకు ప్రభుత్వం నుండి ఆదరణ కరువైందన్నారు. జగన్మోహన్ రెడ్డి తానే సంక్షేమ పథకాల రూపకర్త అని ప్రచారం చేసుకుంటున్నారని ఈ సంక్షేమ పథకాలు ఆయన జేబులో నుంచి కానీ ఇడుపులపాయ నుండి ఇస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఈ సంక్షేమ పథకాలు ఎప్పటి నుండో అమలు జరుగుతున్నాయని ఈ పథకాలు జగన్ తాత ల ముత్తాతల ఆస్తుల నుండి తీసి ఇస్తున్నట్లుగా ప్రతీ పథకానికి జగన్ పేరు పెట్టుకొని పథకాలను అపహాస్యం చేస్తున్నారు అని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తాను ఏ పర్యటన కు వెళ్లిన పర్యావరణాని మంట కలిపారని ఆయన వాయు మార్గంలో ప్రయాణిస్తున్న నేల పై ఉన్న పురాతన చెట్ల ను సైతం కొట్టేసి పర్యావరణాని పరకేయించారని ఒక చెట్టు ను పెంచి పెద్ద చేయాలంటే ఎంత కష్టమో జగన్ రెడ్డికి ఏం తెలుసన్నారు. తాను ఒక ఉద్యోగస్థుని కుమారునిగా ఉద్యోగస్తుల కష్ట సుఖాలు క్షుణ్ణంగా తెలుసునని తాము అధికారంలోకి రాగానే సిపిఎస్ విధానంపై చర్చించి సీపీఎస్ ఉద్యోగుల కు మేలు జరిగే విధంగా చర్యలు చేపడతామని పవన్ కళ్యాణ్ ఉద్యోగస్తుల కు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల పీ ఆర్ సి వేసి ఐ ఆర్ ప్రకటిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకువచ్చారని ఆ యాక్ట్ ద్వారా భూ యజమానులు ఇతర ఆస్తుల యజమానులు తీవ్ర నష్టాల కు గురి అవుతారని ఆస్తి పై మీకు హక్కు ఉండబోదని హెచ్చరించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ లో ఒరిజినల్ డాక్యుమెంట్స్ జగనన్న దగ్గర పెట్టుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న యజమాని కి జిరాక్స్ కాపిలు మాత్రమే మోకాన కడతారని ఈ జిరాక్స్ కాపీలతో భూములు కానీ ఇళ్లు కానీ అమ్ముకోవాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డి ఎంపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తు ముల అశోక్‌రెడ్డి జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయి బాబా, కొప్పా రంగ నాయకులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి, ముత్తుము ల తనయుడు దివ్యేష్ రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో రైతన్నకు ఉరి తాళ్లే..

(మొదటిపేజీ తరువాయి)

సిలిండర్లు ఉచితంగా కూడా అందజేయడం జరుగుతుందని, పొదిలి పెద్ద చెరువుకు సాగర్ జలాలను సరఫరా చేసి ఇంటింటికీ కొళాయి ద్వారా తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు . పొదిలి టౌను రింగ్ రోడ్ కల్పించి, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కందులు నారాయణరెడ్డిని ఎంపీ అభ్యర్థి. మాగంట శ్రీనివాసులు రెడ్డికి ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో జతకట్టి రాష్ట్ర అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తొలత మాదిరెడ్డిపాలెం దగ్గర హెలిపాడ్ దిగిన బాబుకు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు బ్రహ్మరథం పట్టి ఘనంగా స్వాగతం పలికారు జన సందోహాన్ని చూసిన బాబు మీ అభిమానం చూస్తుంటే పొదిలిలోనే ఉండాలనిపిస్తుంది అనిమరోసారి గుర్తు చేశారు. మాదాల వారి పాలెం నుండి మార్కాపురం అడ్డరోడ్డు మీదుగా విశ్వనాథపురం ఆర్టిసి డిపో స్థానిక పెద్ద బస్టాండ్ చేరుకుని రథం రోడ్డు మీదుగా చిన్న బస్టాండ్

చేరుకొని ప్రజాగళం సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంగోలు పార్లమెంటరీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, కాటూరి పెద్దబాబు, కాటూరి చిన్నబాబు, గునుపూడి భాస్కర్ ,పందు అనిల్ ,తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి పొదిలి కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురం మండలాల టిడిపి జనసేన బిజెపి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళ సోదరీ సోదరీమణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బాబు సభ ముగిసేంతవరకు వందల సంఖ్యలో వాహనాలు ఎక్కడకక్కడే నిలిచిపోయాయి.

అధిష్టానం దృష్టికి 'చెవిరెడ్డి' పంచాయితీ

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు భావించారు. అది లేకపోగా, చెవిరెడ్డి ఏసమావేశానికి వెళితే అక్కడ గొడవలు జరుగుతున్నాయి. ఈగొడవలను సరిదిద్దడం మంత్రి సురేష్ వంతు అవుతోంది.సురేష్‌కు కూడా నియోజకవర్గం కొత్తే అయినా... చెవిరెడ్డి రాకతో పార్టీలో పూర్తిగా గొడవలు ఆరంభమయ్యాయి. ఈ అక్కసు కడుపులో పెట్టుకున్న శింగరాయకొండ నాయకులు... చెవిరెడ్డి మీద ఏకంగా తిరుగుబాటు చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జనాలను సభకు చేర్చే కార్యక్రమం చెవిరెడ్డి తీసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి ప్రజానీకాన్ని తరలించారు. అయితే ఆసభకు సంబంధించి చెల్లింపుల విషయంలోనే ఈ రభస అంతా జరిగింది. శింగరాయకొండ మండల అధ్యక్షులు రవిరెడ్డికి, చెవిరెడ్డికి మధ్య వాగ్వాదం సురేష్‌ను వాస్తవ పరిస్థితిలోకి తీసుకొచ్చింది. ఆటోల్లో ప్రజలను సభ దగ్గరకు తీసుకొచ్చిన వారికి పేమెంట్ ఇవ్వడానికి ఆ ఆటోనెంబర్, డ్రైవర్ నెంబర్, వచ్చిన వారి ఫోన్ నెంబర్‌లు కావాలంటూ చెవిరెడ్డి మడత పెట్టారు. అయితే నానా తిప్పలు పడిన రవిరెడ్డికి పైసలు ఇవ్వకపోగా తిరిగి ఆటోనెంబర్లు కావాలనే సరికి చిర్రు ఎత్తుకొచ్చింది. ఇంత చిన్న విషయానికి మీరెందుకు సార్ మండలంలో వ్యవహారం నేను చూసుకుంటాను అని రవిరెడ్డి సమాధానం ఇచ్చారట. దీనితో మండిపడ్డ చెవిరెడ్డి పార్టీని అడ్డం పెట్టుకుని నువ్వేమి చేస్తున్నావో నాకు తెలుసు అంటూ రవిరెడ్డిని బెదిరించడానికి ప్రయత్నించడంతో వివాదం పెద్దదైందని వైసిపి నాయకులే చెబుతున్నారు. దీనితో రెచ్చిపోయిన రవిరెడ్డి... నువ్వొక ఎంపి అభ్యర్థివా... అంటూ నిలదీశాడు... నీవల్ల సురేష్ ఓడిపోతున్నా దంటూ దుమ్మెత్తిపోశారు. ఇది చంద్రగిరి కాదు... ఒంగోలు అంటూ సవాల్ విసిరారు. చెవిరెడ్డికి మద్దతు ఇచ్చే ప్రశ్నే లేదని... సమావేశంలో నుండి వెళ్ళిపోయినట్లు సమాచారం. అంతటితో ఆగకుండా బాలినేనికి ఫోన్ చేసి చెవిరెడ్డి వేస్ట్ ఫెలో అంటూ ఫిర్యాదు చేశారని సమాచారం. దీనితో ఈ వివాదం ఇపుడు కేంద్ర కార్యాలయానికి చేరింది. మొత్తం మీద ఎంపి స్థాయి అభ్యర్థిని ఓ మండల నాయకుడు ఈరకంగా మాట్లాడటం టిడిపి, వైసిపి వర్గాల్లో మంచి హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయం తెలిసిన జగన్ నేను ఉన్నాను... నేను విన్నాను అంటూ సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-మార్కాపురం : ఇండియా కూటమి తరపున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న సయ్యద్ జావిద్ అన్వర్ శుక్రవారం పొదిలి పట్టణంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను విస్తృతంగా కలుసుకున్నారు. జావిద్ అన్వర్ మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంతో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం అభివృద్ధి పట్ల టిడిపి, వైసిపి పార్టీలు రెండు పక్షపాతంతో వ్యవహరించాయని, దీని ఫలితంగా ఈ ప్రాంతం అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

'అన్నా'కు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర-మార్కాపురం : ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు జిల్లా పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిలు శుక్రవారం కొనకనమిట్ల మండలం పొట్లూరివారిపాలెం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారికి గ్రామ ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. దారిపొడుగున మహిళలు అడుగడుగున హారతి పడుతూ అన్నాకు తిలకం దిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ మే 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓట్లను కోరారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి ఆదరించాలని ఓటర్లను కోరారు. జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని జిల్లా పార్టీ అధ్యక్షులు జంకె వెంకట రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

సాయుధ బలగాలతో కవాతు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పలు గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహిస్తున్నాయి. బేస్తవారిపేట పట్టణంలో శుక్రవారం ఎస్సై బి. నరసింహారావు ఆధ్వర్యంలో సెంట్రల్ ఆర్ముడు రిజర్వ్ పోలీసులు కవాతు నిర్వహించారు. గ్రామస్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భయందోళనలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.

వైసీపీలో చేరిన 25 కుటుంబాలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని జేసీ అగ్రహారం గ్రామానికి చెందిన 25 కుటుంబాలు టీడీపీని వీడి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కృష్ణమోహన్ రెడ్డి వారికి వైసీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కిన్నెర రామకృష్ణ, రమణయ్య, గుండు ఆంజనేయులు, గుండు శ్రీనివాసులు, పల్నాటి బాలసుబ్బయ్య, పల్నాటి వెంకటేశ్వర్లు, కిన్నెర నారాయణ, కట్టా నాగార్జున, దేరెడ్డి పెద్ద వెంకటేశ్వర్లు, పల్నాటి శ్రీను, అన్నవరపు శ్రీకాంత్, కొండెపోగు మహేంద్ర, రంగారెడ్డి, సూరబోయిన రమణయ్య, మిరియాల రత్నకుమార్, వాకా వెంకటరామయ్య, వేణు, బత్తుల మోహన్ పాల్గొన్నారు.

కూటమితోనే దళిత బిడ్డలకు భవిష్యత్తు

- మాదిగల ఆశీర్వాద సభలో మందకృష్ణ మాదిగ
- కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

విశాలాంధ్ర-కనిగిరి : కూటమి ఏర్పాటుతోనే దళిత బిడ్డలకు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. గురువారం రాత్రి కనిగిరి చర్చి సెంటర్‌లో మాదిగల ఆశీర్వాద సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డికి తల్లి, చెల్లి నమ్మి ఓటేయమని అడగడం లేదని అటువంటప్పుడు మాదిగ జాతి జగన్‌కు ఓటు ఎందుకు వేయాలని మందకృష్ణ మాదిగ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు ఆయన సోదరి షర్మిల రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసిందని, ఇప్పుడు ఆ సోదరే అన్న జగన్మోహన్ రెడ్డిని ఓడించమని తిరుగుతుందని, ఇక తల్లి విజయమ్మ జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయడం ఇష్టం లేక అమెరికాకు వెళ్లిపోయారని ఇటువంటి తరుణంలో జగన్మోహన్‌రెడ్డిని మాదిగ జాతి మాత్రం ఎందుకు నమ్మాలో ఆలోచించుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకమని, గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందునే మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారని మందకృష్ణ మాదిగ గుర్తు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాదిగలను సోదరులతో సమానంగా భావిస్తానని, ఉగ్ర మాదిగగా, పెద్దదిక్కుగా మాదిగల వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సందర్భంగా మందకృష్ణ మాదిగను ఉగ్ర నరసింహ రెడ్డి ని దళిత నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముస్పంగి నాగరాజు, జిల్లా అధ్యక్షుడు రాజు, రావి నూతల కోటయ్య, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవా ప్రతాప్, బుల్ల బాలబాబు, బలసాని కోటయ్య, గోన వెంకయ్య, తాడిపూడి బ్రాక్ పాల్గొన్నారు.

బూచేపల్లి కుటుంబం ప్రజాసేవకే అంకితం

వైసీపీ అభ్యర్థి డాక్టర్ బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-దర్శి : బూచేపల్లి కుటుంబం ప్రజాసేవకే అంకితమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం దర్శి మండలం జముకులదిన్నె, తాళ్లూరు మండలం బొద్దు కూరపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం దర్శి నియోజకవర్గంలో 2004లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించామని అప్పటినుండి ఇప్పటివరకు ప్రజాసేవ చేసేందుకు పరితపించామని నా తండ్రి స్వర్గీయ బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయ సాధన కోసం పనిచేస్తున్నానని చెప్పారు. దర్శి పట్టణంలోని స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మా కుటుంబంపై నమ్మకాన్ని వమ్ము చేయమని నా తల్లి వెంకాయమ్మకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చారని. దర్శి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి ఒంగోలు పార్లమెంటు పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో నందినమ్మ : దర్శి నియోజకవర్గ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సతీమణి నందినమ్మ ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం దర్శి పట్టణంలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ మే 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ బుచేపల్లి శివప్రసాద్ రెడ్డికి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కీసరి రాంభూపాల్ రెడ్డి పలువురి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట పట్టణంలోని గాంధీబజార్ లో శుక్రవారం వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొంతల లక్ష్మణ్, మట్టా శేషు, బాదం శివ, శేగు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బోయిన మాలకొండయ్య అకాల మృతి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంకు రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ బోయిన మాలకొండయ్య అకాల మరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. గురువారం రాత్రి బోయిన మాలకొండయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు శుక్రవారం సీఎస్ పురంలోని వారి నివాసగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మాట్లాడుతూ మాలకొండయ్య ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో తాను ఎక్కడ కనిపించినా బాబన్న అంటూ బస్సు ఆపి వచ్చి మాట్లాడేవాడని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలన్నారు.

'బూచేపల్లి' కోసం ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు, చింతలపూడి గ్రామాలలో దర్శి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కోసం వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, పసుపుగల్లు ఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని తెలియజేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దాసరి పెద్ద అంజయ్య, మాజీ సర్పంచ్ పెనుగొండ బాల కోటిరెడ్డి, మాజీ డిసి దామా శ్రీను, గూడాల లింగారెడ్డి, గర్నెపూడి ప్రసన్నకుమార్, హనుమారెడ్డి, కైపు వెంకటేశ్వర రెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, బిజ్జం రమణారెడ్డి(వార్డు మెంబర్) పాణెం బాల కృష్ణారెడ్డి, కైపు వినోద్, కంభంపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం జగన్ ప్రచార సభకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-పీసీపల్లి : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కనిగిరిలో జరిగిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభకు పీసీపల్లి మండలం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీసంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని లక్ష్మక్కపల్లి పంచాయితీ నుండి బద్దెల బ్రదర్స్ లక్ష్మణ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆయాగ్రామాల నుంచి ప్రత్యేకవాహనాలలో సీఎం సభకు నాయకులు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు భారీగా జనాన్ని సమీకరించి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరివెళ్లారు.

అఖిల్ కుమార్ అంజన్ మృతికి సంతాపం తెలిపిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఏఐకెఎస్ జాతీయ కార్యదర్శి అఖిల్ కుమార్ అంజన్ మృతికి సీపీఐ నాయకులు శుక్రవారం యర్రగొండ పాలెంలోని సీపీఐ కార్యాలయంలో నివాళులర్పించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అఖిల్ కుమార్ అంజన్ లక్నో యూనివర్సిటీకి చైర్మన్గా అనేక సంవత్సరాలు ఏఐఎస్ఎఫ్ ఉద్యమంలో పనిచేశారన్నారు. జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించుటలో కీలకపాత్ర పోషించారన్నారు. అనేక సంవత్సరాలుగా ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు ప్రస్తుతం ఇటీవల జరిగినటువంటి ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి రైతులను ముందుండి ఉద్యమం నడిపినటువంటి రైతు నాయకులని ఆయన అన్నారు. అఖిల్ కుమార్ అంజన్ ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం ఉదయం లక్నో క్యాన్సర్ హాస్పిటల్లో మరణించడం జరిగిందని, ఆయన మరణానికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, చేతివృత్తుల సంఘం జిల్లా కార్యదర్శి కె.వి కృష్ణ గౌడ్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాబాల రామయ్య, పంచవృత్తుల సంఘం జిల్లా నాయకులు వెంకట శివయ్య, యర్రగొండపాలెం నియోజకవర్గ రైతు నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, రైతు నాయకులు ఏగినాటి గంగయ్య, వెంకట్ రెడ్డి, మేడబలిమి చెన్నకేశవులు, గోరంట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పామూరులో..

అతుల్ కుమార్ అంజన్ మరణించడం పార్టీకి తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి పి ప్రభాకర్ అన్నారు శుక్రవారం స్థానిక గుజ్జుల ఎలమందారెడ్డి భవన్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభాకర్ మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ లక్నో యూనివర్సిటీ చైర్మన్గా అనేక సంవత్సరాలు పనిచేయడం జరిగిందని అన్నారు. ఈ నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు రఘునాథరెడ్డి సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బా రావు సిపిఐ నాయకులు మహేష్, ప్రసాదు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణ, సౌకతాళి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియా కోసమే గుండ్లకమ్మను వదిలేశారు..

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగర వాసులతో పాటుగా గుండ్లకమ్మ ఆయకట్టు పరిధిలోని 47 గ్రామాలకు తాగునీటిని అందించే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు గేట్లు పెట్టకుండా కేవలం ఇసుక మాఫియా కోసమే రెండు సంవత్సరాలుగా వదిలేశారని ఒంగోలు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా ఈదా సుధాకర్రెడ్డి ఉదయాన్నే ఒంగోలు రంగారాయుడు చెర్వు కట్టపై నడిచే వాకర్స్ను కలిశారు. అలాగే గద్దల గుంట నుండి కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.

తొలి మహిళా అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా

టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో తొలి మహిళా అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తున్నానని ఆదరించి గెలిపించాలని టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్శి మండలం నడింపల్లి, అబ్బాయి పాలెం, కొత్తూరు, వెంకటాచలం పల్లి, చలివేంద్రం, తానం చింతల, తిమ్మాయపాలెం, దేవవరం కట్టుబడి పాలెం శేషం వారి పాలెం పోతవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజక వర్గంలో సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని వాటిని పరిష్కారం జరగాలంటే టీడీపీ అధికారం చేపట్టాలని మెజార్టీ అసెంబ్లీ స్థానాలతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గొట్టిపాటి లక్ష్మికి రోజురోజుకు ప్రజాధరణ పెరుగుతూ ఉంది. గెలుపు ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇస్తున్నారు. జూన్ ఒకటో తారీకు నుండి 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు.

టీడీపీలో భారీ చేరికలు

దర్శి నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. శుక్రవారం దర్శి మండలం పోతవరం గ్రామం నుండి వైసీపీ విడి 30 కుటుంబాల వారు టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదే విధంగా దర్శి పట్టణానికి చెందిన యువకులు పార్టీలో చేరారు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. ముండ్ల మూరు గ్రామంలో 15 కుటుంబాల వారు తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరందరికీ లలిత్ సాగర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ వైవి సుబ్బయ్య, మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షులు కర్ల శ్రీనివాసరావు, బేతపూడి బ్రహ్మేశ్వర రావు, మేదరమెట్ల వెంకట్రావు పలువురు పార్టీ నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఒంగోలు అభివృద్ధిలో అధికార, ప్రతిపక్ష నేతలకు చిత్తశుద్ధి లేదు

ఇండియా కూటమి ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి నాగలక్ష్మి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నియోజక వర్గం అభ్యర్థులు అధికారంలో ఉన్న వైసీపీకి, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశానికి చిత్తశుద్ధి లేదని ఇండియా కూటమికి చెందిన సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇండియా కూటమి పార్టీలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఒంగోలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తురకపల్లి నాగలక్ష్మి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విభజించిన రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంలో వైసిపి, టిడిపిల పాత్ర కీలక మన్నారు. ఇరు పార్టీలు కేంద్రంలో ఉన్న బిజెపిని ప్రశ్నించి రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టటంలో విఫలమయ్యారన్నారు. మోడీ కాళ్లు మొక్కుతూ రాష్ట్ర వెనుకబాటు తనానికి కారకులు అయ్యారన్నారు. దీంతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగింది అన్నారు. పారిశ్రామికంగా వెనుకబాటు పట్టిందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో దళిత, బడుగు బలహీన వర్గాల, మైనార్టీ, మహిళలపై దాడులు పెరిగాయి అన్నారు. అలాగే ఒంగోలు నియోజక వర్గంలో ప్రధానంగా ప్రతిరోజు తాగునీరు సమస్యకు ఐదుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు మంత్రిని అని చెప్పుకునే బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావులే కారణమన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి కార్మిక, రైతాంగ వ్యతిరేక పార్టీ అన్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి టిడిపి, వైసీపీలు మోకరిల్లటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా నాయకులు ఎస్కె సర్దార్, సిపిఎం కొత్తపట్నం మండల కార్యదర్శి స్వామి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి రోణంకి గోపాలకృష్ణ. 4,5,6,7 తేదీలలో ఎన్నికల విధులలో ఉన్న ప్రభుత్వ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఇక్కడ 5 కేంద్రాలను ఏర్పాటుచేశారు. సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎంపిడివోలు పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తాం

ఎన్డీయే కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ నందు రోడ్డు షో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి జనార్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తాం అని వివరించడం జరిగింది.చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, అదేవిధంగా మాగుంట శ్రీనివాసులరెడ్డి గారికి కూడా సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజలు దామచర్ల జనార్ధనరావుకి బ్రహ్మ రథం పట్టి నీరాజనాలు చూస్తుంటే 2014లో వచ్చిన మెజారిటీ కన్నా రెట్టింపు మెజారిటీ రావటము ఖాయమన్నారు. ప్రజలు ఎప్పుడెప్పుడు ఈ జగన్ మోహన్ రెడ్డి పీడ వదులుతుందా అని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నుండి రాయపాటి అజయ్, బొద్దులూరి ఆంజనేయులు, కాటా రాధాకృష్ణ మూర్తి. కటారి సుధాకర్ యాదవ్.తిరుమల, రాజు వంకే, దేగా సురేష్, సీతారామయ్య, వీరబ్రహ్మా చారి తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి..క్లీన్ బాపట్లగా తీర్చిదిద్దుతా

- టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న ఎన్నికల్లో మీ ఓటుతో ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించండి క్లీన్ బాపట్లగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ కోరారు. పట్టణంలోని 1,2,3 వార్డుల్లో నియోజకవర్గ టీడీపి,జనసేన,బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన విస్తృత ప్రచారం చేశారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు, నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. ప్రతి పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదివి,సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండాలనే సంకల్పంతో ఇంట్లో ఎంతమంది చదువుకున్నా సరే ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి రూ. 15 వేలు అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేలా చంద్రన్న అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అదేవిధంగా వృద్ధులకు ప్రతి నెల రూ. 4 వేలు, రైతులకు ఆర్థిక సాయంగా సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు.దివ్యాంగులకు రూ. 6 వేలు ఇచ్చి వారిలో ఆత్మ స్థైర్యం నింపి ఆర్థికంగా ఆదుకోనున్నామన్నారు.అంతే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో పాటు,లోకల్ మేనిఫెస్టోతో ప్రజలకు ఎన్నడూ లేనంత లబ్ధి చేకూరుతుందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను,అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి,జనసేన,బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపి,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోర్ విరామ బైబిల్ తరగతులు

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక రక్షణ సైన్యం విద్యానగర్ కోర్‌లో 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు మూడు రోజులు విరామకాల బైబిల్ తరగతులు నిర్వహించారు.ఈ తరగతులో వంద మంది చిన్నారులు, యువత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాటలు,బైబిల్ కథలు పిల్లలకు నేర్పించారు. శుక్రవారం పప్పెట్ షో కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలకు ప్రతివారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్ర ్మంలో మేజర్ డి. యోబు,జ్యోతి, జి.ఎ.మణిభూషణ్, కుమార్, బి.షమీర్ చంద్ర,రాజీవ్ చక్రవర్తి,కరుణాకర్, ప్రత్యూష, మల్లెల విద్యా రాణి, కోండ్రు అరుణ,పసుమర్తి సౌజన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రచారంలో జోరు పెంచిన కొండయ్య

విశాలాంధ్ర - చీరాల : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల మన్నన పొందేందుకు నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య జోరు పెంచారు. స్థానికంగా బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండడం కొండయ్యకు బాగా కలసి వచ్చే అవకాశం ఉండడంతో జోరు పెంచి దూసుకెళుతున్నారు.ఒకవైపు అభ్యర్థిగా కొండయ్య ప్రచారం చేస్తుంటే యువతను కొండయ్య తనయులు ఆకర్షిస్తున్నారు. ఎన్నికల నామినేషన్ రోజున సినీ నటుడు నిఖిల్ సిద్ధార్థ ప్రసంగంతో ప్రజలను ఆకట్టుకోగా సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిఖిల్ సిద్ధార్థ నిలిచారు.కొండయ్య తనయులు గౌరీ అమర్నాథ్,మహేంద్రనాథ్‌లు వార్డులలో పంచాయతీలలో యువతను ఆకర్షిస్తూ తండ్రి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు.మహిళా ఓటర్లే లక్ష్యంగా టీడిపి గెలుపు కోసం టీడిపి సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత,కొండయ్య తనయురాలు శివనారాయణ దేవిలు మేము సైతం టీడీపి గెలుపు కోసం అంటు మహిళా మణులు లక్ష్యంగా దూసుకెళుతున్నారు. అప్పటిదాకా మద్దులూరి మాలకొండయ్య తన భుజస్కంధాలపైన చీరాలలో చచ్చిపోయిన టీడీపీనీ బతికించారు.అయితే చంద్రబాబు రాక,చీరాల నియోజ కవర్గంపై వరాల జల్లులు కురిపించేలా ఇచ్చిన హామీలతో స్తబ్దుగా ఉన్న పార్టీ శ్రేణులలో నూతనోత్సాహం వచ్చింది.చీరాలని చేనేత హబ్ గా చేస్తానని ఐటి టవర్ చీరాలలో ఏర్పాటు చేస్తానని ప్రచారం చేస్తున్నారు.మరి చీరాల ప్రజలు ఏమి తీర్పిస్తారో వేచి చూడాలి.

చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మవద్దు

- ఇంటిలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగ అధ్యక్షులు గడ్డం బాపిరాజు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లాలోని ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఇంటిలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగస్ అధ్యక్షులు గడ్డం బాపిరాజు తెలిపారు.పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ని మాదిగ ఉపకులాల వారందరూ అసెంబ్లీకి పోటీ చేయుచున్న అభ్యర్థులను ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు చెబుతున్న మోసపూరిత మాటలను నమ్మవద్దని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దళితులకు ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన టీడీపీ ఎంపీ అభ్యర్థి అయిన తెన్నేటి కృష్ణ ప్రసాద్ సర్వీసులో ఉన్నప్పుడు 15 సంవత్సరాలు మాదిగ జాతికి ఎలాంటి ప్రాధాన్యత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండిగా ఉన్నప్పుడు మలుపు అనే కార్యక్రమం ప్రారంభించి పనులను పూర్తి చేయకుండానే అప్పటి సీఎం నారా చంద్రబాబునాయుడు మధ్యలోనే తేన్నేటి కృష్ణ ప్రసాద్‌ను ఆ పదవి నుంచి ఎందుకు తొలగించారని ప్రశ్నించారు.తెన్నేటి కృష్ణప్రసాద్‌ను లీఫ్ క్యాంప్ ఎండీగా తొలగించడం అంటే మాదిగ జాతిని అవమానించినట్లు కాదా ప్రశ్నించారు.మాదిగలకు చంద్రబాబు నాయుడు కృష్ణప్రసాద్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెన్నేటి కృష్ణ ప్రసాద్ బిజెపి ప్రతినిధిగా తెలంగాణలో ఉన్న అతనిని బాపట్లకు తీసుకువచ్చి టీడీపీ ఎంపీ టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అనేది జిల్లా లోని దళితులు అంతా ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటిలెక్చువల్ ఫారం ఫర్ మాదిగ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు మట్ట విద్యార్థి,మంజీర గళం ఎండి పెనుముచ్చు శేఖర్,ఎర్ర సాని శ్యాంప్రసాద్, పింగిలి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అండగా ఉంటా

- ఎంఎం కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని నియోజకవర్గ తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య అన్నారు.పేరాల శివాలయం నుండి ఎన్నికల శంఖారావం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. అందరికీ సంక్షేమ పథకాలు,రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.బ్రాహ్మణ సామాజికవర్గ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.ముంతావారి సెంటర్లో ఉన్న ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో జరిగిన బ్రహ్మణుల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ సీఎం జగన్ రాక్షసపాలనలో ఆలయ అర్చకులపై దాడులు పెరిగాయని మండిపడ్డారు.బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని,కూటమి ప్రభుత్వం రాగానే బ్రహ్మణ కార్పోరేషన్ ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు.చీరాల నియోజకవర్గాన్ని గత 15 సంవత్సరాలుగా ఇద్దరు నేతలు దోచుకున్నారన్నారు.సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. పట్టణంలో యువనాయకులు ఎం.గౌరీ అమర్ నాథ్,యువ నాయకురాలు శివ నారాయణి దేవిలు,దేశాయిపేటలో యువ నాయకుడు ఎం.మహేంద్ర నాథ్,ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. డాక్టర్ సజ్జ హేమలత దేవాంగపురిలో ప్రముఖులను కలిసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తెదేపా, భాజపా, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా 'కారుమంచి' నియామకం

విశాలాంధ్ర-పర్చూరు: టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని అడుసుమల్లి గ్రామానికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావును టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నియామక ఉత్తర్యులు అందించారు. శుక్రవారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జ్ఞాపికను అందించి అభినందించారు. పార్టీనాయకులు, గ్రామస్థులు శుభాభినందనలు తెలిపారు.

టీడీపీలో చేరిన గుడికాయలంక యువత

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని గుడికాయలంక గ్రామానికి చెందిన పరిసా రాజు ,మోర్ల రమేష్,కేసన రత్నరాజు(వాలంటీర్),పేరం గోపి, కేసన శివయ్యలకు రేపల్లె టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,నిరుద్యోగభృతి,రైతు భరోసా,4 వేలు పెన్షన్,తదితర సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశంలోకి పెద్ద ఎత్తున వస్తున్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో గుడికాయలంక మాజీ సర్పంచ్ యరగళ్ళ శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ యరగళ్ళ వీరయ్య పాల్గొన్నారు.

టీడీపీలో 20 ముస్లీం కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన ముస్లిం సామాజికవర్గానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో తెదేపాలో చేరారు.వారికి గొట్టిపాటి పార్టీ కండవాలు సాధారణంగా ఆహ్వానించారు. షేక్ సైదా,సుభాని, భాష,మూగ,చిన్న సైదా,జాన్ సైదా,వలి జగ్గయ్య,చిన్న మస్తాన్,సైదా,బడావలి మహబూబ్ సుభాని,చిన్న మస్తాన్,బాజీ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ టీడీపీ హయాంలో కడపలో హజ్ హౌస్ 90 శాతం పూర్తి చేస్తే,జగన్ మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయ లేకపోయాడన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్ కోసం సుప్రీంకోర్టులో పోరాడి టీడీపీ అండగా నిలుస్తుందని.మళ్లీ దుల్హన్, విదేశీ విద్య,రంజాన్ తోఫా పునరుద్ధరిస్తామన్నారు.మరో పది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో విధ్వంస పాలనకు ముగింపు పడుతుందన్నారు.

టీడీపీలో చేరిన పఠాన్ రాజేష్

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ విధివిధానాలకు ఆకర్షితులై సంకీర్ణంతోనే అభివృద్ధి సాధ్యమని పఠాన్ రాజేష్ ఖాన్,ఎస్.కె తాజుద్దీన్, షేక్ రసూల్, ఎస్ కె తాజుద్దీన్‌లు టీడీపి పార్టీలో చేరారు.నియోజకవర్గ టీడీపి,జనసేన, బీజేపీ పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు వారికి పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కరణం

విశాలాంధ్ర – చీరాల రూరల్ : సంక్షేమమే ఎజెండాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించిన ఘనత జగనన్నకు దక్కుతుందని చీరాల నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు.చీరాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు.నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం కల్పించి అభివృద్ధి చెందేలా కృషి చేసినట్లు తెలిపారు.రానున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.మండలంలోని ఈపూరుపాలెం పంచాయితీ సిండికేట్ వీవర్స్ కాలనీ చేనేత నాయకుడు జొన్నాదుల వెంకట్రావు వెంకటేష్‌కు మద్దతు తెలిపారు.చల్లారెడ్డి పాలెం పంచాయితీ చేనేతపురిలో కరణం గీత,సుధారాణిలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 30 కుటుంబాలు

విశాలాంధ్ర–గిద్దలూరు : పట్టణంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం మాగుటూరు గ్రామ పంచాయతీకి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన నల్లబోతుల చిన్న చెన్న కేశవులు, నల్లబోతుల లింగయ్య, నల్లబోతుల వెంకటయ్య, నల్లబోతుల బాల చెన్నయ్య, నల్లబోతుల రాములు, పోతనపల్లి పెద్ద రామలింగయ్య, పోతనపల్లి చిన్న రామలింగయ్య, ఇర్ల వెంకటేశ్వర్లు, బొగెం తిరుపాలు, నల్లబోతుల శ్రీను, తమ్మినేని ఈశ్వర్ రెడ్డి, తమ్మినేని మణికంఠ రెడ్డి, రావిపాటి వెంకటేశ్వర్లు, రావిపాటి తిరుపతిరెడ్డి, రాయపాటి మనోజ్ కుమార్, రాయపాటి సుబ్బారెడ్డి, తమ్మినేని సూర్యనారాయణ రెడ్డి, రావిపాటి లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి...అభివృద్ధి చేస్తా

– ఒంగోలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగలక్ష్మీ

విశాలాంధ్ర–ఒంగోలు: ఒక్క అవకాశం ఇవ్వండి ఒంగోలులో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని ఒంగోలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తురకపల్లి నాగలక్ష్మీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగలక్ష్మీ కొత్తపట్నం మండలంలో పలు గ్రామాలతో పాటుగా ఒంగోలులోని మార్కస్ మసీదు వద్ద ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన తనకు ప్రజల సమస్యలను బాగా తెలుసన్నారు. 5 సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రి అని చెప్పుకునే బాలినేని ప్రతి రోజు తాగునీరు ఇవ్వకుండా ఎన్నికలలో ఓట్లు అడగనని ఇచ్చిన వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. తాగునీటి సమస్యలకు ప్రధాన కారణం వైసీపీ, టిడిపిలే అన్నారు. కొత్తపట్నం మండల ప్రజలకు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప ఎక్కడా వారి సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రజలు ఇప్పటికైన మేల్కొని కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలు ఇంటికీ చేరాలంటే జగన్ సీఎం కావాలి

– ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్

విశాలాంధ్ర – కర్లపాలెం : అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటికి రావాలంటే కచ్చితంగా ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డినే గెలిపించుకోవాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ స్పష్టం చేశారు. మండలంలోని ఏట్రావారిపాలెం గ్రామంలో బాపట్ల ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష మంది ఆ లక్ష్యాన్ని గడిచిన ఐదు సంవత్సరాలలో ఎన్ని అవంతరాలు ఎదురైనా వాటిని అమలు చేసి చూపించారన్నారు. అలాగే ఈ వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో కూడా మరింతగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ఆ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకి చేర్చడానికి అక్క ప్రణాళికతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో విడుదల చేశారని ఆ మేనిఫెస్టో ప్రచారం అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.బాపట్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే అది కేవలం ఎమ్మెల్యే కోన రఘుపతి వల్లే సాధ్యమన్నారు.అభివృద్ధి చెంది మరింతగా ఉపాధి అవకాశాలు పెరగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కోన రఘుపతిని ఎంపీగా నందిగాం సురేష్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.అనంతరం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఆయన వెంట ఎంపీపీ వనజ,సర్పంచ్ అంకమ్మ,మాజీ జడ్పీటిసి శివారెడ్డి,పేరాల సురేష్,వైసీపీ నాయకులు కిట్టు వెంకన్న,రేడంకా రెడ్డి,అయ్యప్ప రెడ్డి,శివారెడ్డి,వెనర్జీ మనోహర్,ఇస్సాకు పాల్గొన్నారు.

అంజిబాబుకు ప్రజలు బ్రహ్మరథం

విశాలాంధ్ర – బాపట్ల రూరల్ : ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి గంటా అంజిబాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కులమతాలకు అతీతంగా అందరివాడు అంజిబాబు అంటూ ప్రజలు జైకొడుతున్నారు. ఏ గ్రామం వెళ్లిన పట్టణంలో ఏ వార్డు తిరిగిన మీకే మా మద్దత్తు అంటూ అడుగులో అడుగు వేసి నడుస్తూ ప్రచారంలో జోష్ నింపుతున్నారు. క్రైస్తవులు, హిందువులు, ముస్లింలు అనే బేధాలు మరచి వ్యక్తికి ప్రధాన్యత ఇస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తి అంజిబాబు అంటూ కొనియాడుతున్నారు. బాపట్ల పట్టణంలోని కారుమూరి హనుమంతరావు కాలనీలో శుక్రవారం గంటా అంజిబాబుకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇస్తూ పూలమాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ప్రజా రంజకమైన పాలన కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీ నాయకులు మేనిఫెస్టోని బైబిల్, కురాన్,భగవద్గీతల అంటూ ప్రమాణాలు చేస్తారే తప్ప నిజంగా మ్యానిఫెస్టోలో ఉన్న ఒక్క పథకాన్ని ప్రజల్లోకి అవలంభిస్తున్నారా అని ప్రజలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిదిలో ఒక్కటి తగిన నన్ను నిలదీసి అడగండి అంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని ఇస్లాంపేట పెద్ద మసీదులో ఆయన పర్యటించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనార్టీలకు పెద్దపీట వేస్తామని గంటా అంజిబాబు పేర్కొన్నారు రాబోయే ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్ గాంధీ ప్రధానిగా ఉంటారని ఎటువంటి సందేహం లేదన్నారు. బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడీశీలంకు, అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

– సాయుధ బలగాలతో పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్



విశాలాంధ్ర – బాపట్ల : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేయడానికి అవకాశం ఉన్న మద్యం,నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చెయ్యడమే కాకుండా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే ప్రధానమైన లక్ష్యంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సాయుధ బలగాలతో సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రజలు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని, ప్రజలకు రక్షణగా పోలీస్ శాఖ ఉంటుందనే భరోసా ప్రజలలో కల్పించే విధంగా గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. అ వాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న,ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న,నగదు,మద్యం,ఇతర వస్తువుల అక్రమ రవాణా గురించి, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100, 112 (లేదా) బాపట్ల జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8333813228కు గాని (లేదా) సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు గాని ఫోన్ చేసి సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

టీడీపీలో చేరిన సర్పంచ్ చల్లా రత్తమ్మ

విశాలాంధ్ర–పామూరు : టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ఐదు సంవత్సరాల జరిగిన అభివృద్ధి శూన్యమని ఎన్డీఏ కూటమి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని పడమర కట్టకింద పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్పంచ్ చల్లా రత్తమ్మ, చింతలపూడి లక్ష్మి, శివయ్య, నారాయణ, పాలక సుబ్బారెడ్డి, శ్యామల మాలకొండారెడ్డితో పాటు 62 కుటుంబాలు వైసీపీని వీడి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరగా వారికి పచ్చ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరముల పాలనలో ఏ ఒక్క వర్గానికి మేలు చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వెంకటేశ్వర్లు,మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరబోయిన గంగరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

వైసీపీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర–సంతనూతలపాడు : మండలంలోని గంగవరం గ్రామంలో నూతన వైసిపి కార్యాలయంను వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దుంపా రమణమ్మ ఎంపీపీ బుడంగుంట విజయ సర్పంచ్ లు తానిపర్తి వెంకటరెడ్డి బొద్దు రామారావు వైసీపీ నాయకులు బి శివరామయ్య తలారి కోటయ్య నల్లూరి భాస్కర్ ఆలూరి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ నూతలపాటి సుందర్ రావు మంచి కంటి రామిరెడ్డి ప్రేమను బ్రహ్మయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చీదెళ్లకు దాసరి ప్రతిభా అవార్డు ప్రధానం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెంకు చెందిన డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు అత్యున్నతమైన దాసరి ప్రతిభా అవార్డును అందుకున్నారు. హైదరాబాద్లోని ప్రసాద్ ల్యాబ్స్ నందు శుక్రవారం సినీ నటులు జేడీ చక్రవర్తి, మాదాల రవి, సుమన్, కొత్తా వెంకటేశ్వర్లు, సాయి కుమార్ చేతులు మీదుగా అవార్డు కమిటి చైర్మన్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ఆధ్వర్యంలో దాసరి ప్రతిభా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చీదెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక సేవా రంగాలతో కళారంగ అభివృద్ధికి సైతం కృషి చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి దాసరి అవార్డు కమిటి చైర్మన్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ అత్యున్నతమైన దాసరి ప్రతిభా అవార్డును తనకు అందజేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో చీదెళ్ల మల్లికార్జున, ఇమ్మడిశెట్టి భాస్కర్, తడికమళ్ల సతీష్, ఎక్కలి ప్రసాద్, చీదెళ్ల ప్రవీణ్ పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల, వేంపాడు గ్రామాలకు చెందిన రెడ్డి, బీసీ, మైనారిటీ, ఎస్సీ ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన 25 మంది శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత సాగర్ వారికి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పంది శీను, పంది పెద్ద వెంకటేశ్వర్లు, పంది రామకృష్ణ, పంది పెద్ద వెంకటేశ్వర్లు, పంది చిన్న కేశవులు పంది చిన్నయ్య, నల్లబోతుల సురేష్, నల్ల బోతుల ఏడుకొండలు, నల్లబోతుల వెంకటరామయ్య, బరిగె లక్ష్మయ్య, నల్లబోతుల రామయ్య, పంది వెంకటేశ్వర్లు, పంది ఏడుకొండలు, కుంచా పెద్ద యోగయ్య, పంది చిన్న వెంకటేశ్వర్లు, ఆవులమంద గాలయ్య, ఎస్కే మీరావాలి, ఆవుల మంద హుస్సేన్, జానపాటి ఆంజనేయులు, టి ఏడుకొండలు పార్టీలో చేరారు. వేముల గ్రామ సర్పంచి గజ్జె ల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ సూరపరెడ్డి వెంకటరెడ్డి, బి కోటిరెడ్డి, సూరా శేషారెడ్డి, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఉపాధి హామీ అక్రమాలపై ఏపీవో విచారణ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని బోగనంపాడు పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఏపీవో మాచర్ల శుక్రవారం పని ప్రదేశంలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిడివో ఆదేశాల మేరకు బోగనంపాడు పంచాయతీలో విచారించామన్నారు. ఒకరికి బదులు మరొకరు రావడం అంటే భార్య కు బదులు భర్త, భర్తకు బదులు కూతురు, పేరున్న వారు కాకుండా వారి ఇంటిలోని సభ్యులు రావడం గమనించామని వారిని గుర్తించి హాజరుకానట్లు నమోదు చేసి హెచ్చరించామన్నారు.ఆ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో మేట్ కు ఆ బాధ్యతలు అప్పజెప్పామన్నారు. అతను కూలీలను పని ప్రాంతానికి ఆటోలో తరలిస్తూ వారి వద్ద బాడుగ వసూలు చేసుకుంటున్నట్లు తెలిపారన్నారు. గ్రామంలోని ఉపాధి కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశ్యంతో మేట్ లు, ఉపాధి కూలీలకు అవగాహన కల్పించి పని కల్పిస్తున్నామ్మన్నారు. ఇటువంటి ఆరోపణలు రావడంతో ఇక నుండి నిరంతరం పర్యవేక్షిస్తూ లోపాలను సరిదిద్దుతామన్నారు.శనివారం మరలా ప గ్రామానికి వెళ్లి విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఆయన వెంట టీఏ ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బీజేపీ మిత్రపక్షాల అభ్యర్థులను తిరస్కరించండి

- భారత్ బచావో ఆందోళన్ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : యావత్తు దేశ సంపదను అదాని, అంబానీల లాంటి కార్పరేట్ కంపెనీలకు దోచిపెట్టిన, మతతత్వ విద్వేషాలను రెచ్చగొట్టి సంఘ విద్రోహ శక్తిగా మారిన, ఆంధ్రప్రదేశ్ ను దగాచేసిన, మోడీ బిజెపి పార్టీనీ, ఆ పార్టీ ప్రత్యక్ష పరోక్ష మిత్రులని ఎన్నికల్లో తిరస్కరించాలని భారత్ బచావో ప్రతినిధులు పిలుపునిచ్చారు. డాక్టర్ గోపీనాథ్, చిగురుపాటి భాస్కరరావు, గుడూరు సీతామాలక్ష్మి, కోలా నవజ్యోతి, చెల్లి రత్నశ్రీ లతో కూడిన భారత్ బచావో ప్రతినిధులు గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో పర్యటనలో భాగంగా ఒంగోలు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. భారత్ బచావో ఆందోళన జిల్లా ప్రతినిధి చుండూరు రంగారావు నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ జాతీయోద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ప్రవేశికలో వ్రాసినట్లు “ పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్నీబీ ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్నీబీ అంతస్తులోను, అవకాశాల్లోను సమానత్వాన్ని” చేకూర్చుతూ ప్రజలందరి మధ్య “సౌభ్రాతృత్వాన్ని” పెంపొందిస్తూ, “సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా” భారతదేశాన్ని నిర్మించుకోవాలని కోరారు. జాతీయ ప్రతినిధి గూడూరి సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ సాంస్కృతిక జాతీయవాదం అనే పదం చాటున బహుళ విశ్వాసాల సమ్మిళిత భారత సమాజంలో మత విద్వేష అగ్ని జ్వాలలు రేకెత్తించి అంతిమంగా మనువాద కార్పోరేట్ ఫాసిజాన్ని నెలకొల్పాదలుచుకున్న ఆర్ యస్ యస్ వంద సంవత్సరాల దుర్మార్గమైన ఎజెండాను 10 సంవత్సరాలుగా ‘బిట్ బై బిట్’ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు. మే 13వ తేదీన జరగబోతున్న మన ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలైన సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(యం-యల్), విసికె పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. భారత్ బచావో జిల్లా ప్రతినిధి చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రజలు దాచుకున్న డబ్బును, 10 సంవత్సరాలలో చేసిన 100 లక్షల కోట్ల రూపాయల ధనాన్ని లూటి చేసి ఆదానీ, అంబానీలకు దోసిపెట్టి వారిని ప్రపంచ కుబేరులుగా పెంచిన మోడీ ని ఓడించాలని కోరారు.భీమా కోరేగావ్ అల్లర్లకు కారకులైన బిజెపి నాయకులను వదిలివేసి సంబంధం లేని రచయితలు, పౌర హక్కుల నాయకులు, సామాజిక కార్యకర్తలు, అధ్యాపకులు తదితర మేధో వర్గాలకు చెందిన వరవరరావు, సుధా భరద్వాజ్, గౌతమ్ నవలఖా, ఆనంద తేల్తుంబ్డే, స్టాన్ స్వామి జైళ్ళలో సంవత్సరాల తరబడి నిర్బంధించారు. 82 సంవత్సరాల ఫాదర్ స్టాన్ స్వామిని జైల్లోనే చంపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఆవుల సుబ్రమణ్యం, భీమవరపు సుబ్బారావు, రత్నశ్రీ పాల్గొన్నారు.

కనిగిరి సమస్యలు పట్టించుకోని జగన్ ... ?

- అభివృద్ధిపై నోరు మెదపని జగన్
- ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి సమస్యలు అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అంత చులకన ఎందుకు ..కనిగిరి అభివృద్ధిపై బహిరంగ సభలో నోరు మెదపలేదని ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు కూడా నర్సింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అమరావతి మైదానంలో ఉగ్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నేతగా వచ్చి డయాలసిస్ సెంటర్కు వసతులు, వైద్య సిబ్బంది ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి నేడు ఆ ఊసే ఎత్తలేదని ఆరోపించారు. తెదెపా అధినేత చంద్రబాబు నాయుడు కనిగిరిలో జరిగిన రా..కదలిరా.. సభలో 2 లక్షల ప్రజల సమక్షంలో కనిగిరి అభివృద్ధిపై 5 ప్రధాన హామీలు ఇచ్చిన చంద్రబాబు కావాలా? కనిగిరి అభివృద్ధిపై నోరు మెదపని జగన్ కావాలా? ప్రజలే నిర్ణయించుకోవాల్సిన అవసరం ఉందని ఉగ్ర అన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి కనిగిరి వచ్చినప్పుడు డయాలసిస్ సెంటర్కు అన్ని మౌళిక వసతులు కల్పించడంతో పాటు వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని అధికారంలో ఉన్న ఈ 5 ఏళ్లు నెరవేర్చకపోగా తిరిగి ఆ హామీని పట్టించుకోలేదు. వలంటీర్లు, పెన్షన్ల గురించే కానీ కనిగిరి ప్రాంత అభివృద్ధి గురించి ఒక్క హామీ ఇవ్వలేదు. ఏప్రిల్, మే, జూన్ మాసాలకు నెలకు 1000రూ. చొప్పున పెంచి జూలై నెలకు 4వేలు తో కలిపి ఒకేసారి 7వేల రూపాయలు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి వృద్ధులకు అండగా ఉన్నాడు. వికలాంగుల పెన్షన్ను 3వేల నుంచి ఒకేసారి రెట్టింపు చేసి 6వేలు చేసిన ఘనత చంద్రబాబుదే బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చాడు నాడు టి.డి.పి హయాంలో చంద్రబాబు కనిగిరికి ట్రిపుల్ ఐటీని తీసుకొస్తే అధికారంలో ఉన్న వై.సి.పి గాలికొదిలేయడమే కాకుండా కనీసం ఈరోజు కూడా ఆ ట్రిపుల్ ఐటీ గురించి మాట్లాడకపోవడం చూస్తుంటే కనిగిరి ప్రాంతంపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది. కనిగిరిలో వలసల నివారణ లేకుండా చేసేందుకు తీసుకొచ్చిన నిమ్జ్ గురించి కూడా ఒక్క మాట మాట్లాడలేదు– రైల్వే లైన్ గురించి మాట్లాడలేదు... సమ్మర్ స్టోరేజి ట్యాంకు గురించి మాట్లాడలేదు. ఇలా కనిగిరి సమస్యలపై మాట్లాడడానికే జగన్ భయపడ్డాడు అంటే రేపు కనిగిరికి ఏమి మేలు చేయగలరో ఆలోచించండి.

ఆదరించండండి సేవచేస్తా...మేరుగు నాగార్జున

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే మీసేవకుడిగా సేవచేస్తానని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మద్దిరాలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమం అందించిన ఘనత దేశంలోనే ప్రథమ వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి అన్నారు. సంక్షేమం అభివృద్ధి సమానంగా అందిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. తిరిగి సంక్షేమ అందాలన్న వైసీపీ గెలిపించాలని ఇంటింటి తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటువేసి తనను ఆదరించాలన్నారు. అనంతరం నాగులప్పలపాడులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి నాగులుప్పలపాడు, ఓబన్న పాలెం, మాచవరం, రాపర్ల తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు, లిడ్ క్యాంపు డైరెక్టరు కంచర్ల సుధాకర్, నలమలపు కృష్ణారెడ్డి, ఏఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, పి శ్రీమన్నారాయణ, ఇనగంటి పిచ్చిరెడ్డి, జడ్పీటీసీ యాదల రత్న భారతి, పెనుబోతు రంగారావు,ప్రసన్న, రమణా రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు కె విజయకుమార్ , పేరాల చెన్నకేశవులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 50 రజక కుటుంబాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్రెడ్డి సమక్షంలో కంభం పట్టణంలోని రజక సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గురకా వెంకటేశ్వర్లు, తాళ్లపల్లె శ్రీనివాసులు, వనపర్తి వెంకటాచలం, ఆరపాటి సుబ్బరాయుడు, చలపతి రా వు, వనపర్తి వెంకట రమణ, నడిపి సుబ్బయ్య, వనపర్తి సుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యం, నరేష్, మోక్షగుండం బుజ్జి, మోక్షగుండం అశోక్, సోమిదేవిపల్లె లింగయ్య, దేవరాజుగట్టు మురళీ, మూలింటి పాండు, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, భూలక్ష్మి, సుబ్బమ్మ, స్వప్న పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈసీఐకి తెలిపారు. ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, ఎస్పీలతో ఢిల్లీ నుంచి భారత ఉప ఎన్నికల కమిషనర్ నితీష్ వియాస్ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పరిస్థితులను కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్‌లు ఈసీఐకి వివరించారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ అనుసరించి ఓటర్ల తుది జాబితా విడుదల చేశామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలోనే పోలింగ్ యంత్రాల రెండో దశ ర్యాండమైజేషన్ నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఓటర్లకు స్లిప్పుల పంపిణీ జరుగుతోందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 68శాతం వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేస్తున్నామని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. ఇప్పటివరకు రూ. 4.87కోట్ల విలువ చేసే మద్యం, ఆభరణాలు, బహుమతులు, ప్రలోభ పెట్టే నగదు తదితరమైనవాటిని సీజ్ చేశామన్నారు. అల్లర్లు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో మరింత బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఎన్నికల పోలీస్ పరిశీలకులు కెప్టెన్ అయ్యప్ప, వ్యయ పరిశీలకులు అరుణ్ కుమార్, స్వప్నిల్ సహేబ్ రావు, కనహయ్య పద్దార్ పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యం

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి అద్భుతమైన మేనిఫెస్టో రూపకల్పన చేసిందని కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో తిమ్మరాజుపాలెం నుంచి 20 కుటుంబాలు వలపర్ల నుంచి 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు 15000 చొప్పున అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు డ్వాక్రా కింద 10 లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్క యువకుడికి ఉద్యోగం ఇచ్చే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తామని ఐదేళ్ల 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు ప్రతినెల 3000 చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని బీసీ డిక్లరేషన్లో పేర్కొన్న అన్ని అంశాలను అమలు చేస్తామన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ అమలు చేస్తే దానిని తెలుగుదేశం 200 ఉన్న పెన్షన్ 2000 చేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగువేల పెన్షన్ అందిస్తామని ఏప్రిల్ నుండే అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి 25 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయడం కోసం కూటమి ప్రత్యేక మేనిఫెస్టో కూటమి రూపొందించింది అన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు 10 లక్షలు బీమా అందిస్తామన్నారు. వలపర్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెదేపాలో చేరారు. వారిలో మూకిరి రాంబాబు, మూకిరి కిషోర్, మూకిరి దేశిబాబు, మూకిరి లాజర్, మూకిరి ఎలీషా, గంటెనపల్లి సుబ్బారాయుడు, మూకిరి జయరాజు, బూరగ అంకమ్మరావు పార్టీలో చేరారు. తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన ఇంటూరి శ్రీనివాసరావు, కుక్కపల్లి నాగేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, బాలినేని పోతురాజు, చింతల పాపారావు, మానం ఆంజనేయులు, మానం కృష్ణ, కుల్లూరి రాజేష్ పార్టీలో చేరారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా...సహకరించండి

- కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ఓటు ద్వారా తమ సహకారం అందించాలని చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మునిసి పాలిటీ 6వ వార్డులో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చీరాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వాన్ని తెచ్చిన ఘనత ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత పరిపాలనలో నియోజకవర్గం ఎలా వుంది వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి తాను అయ్యాక ఎలా ఉందో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. గతంలో చీరాల కుందేరు అధ్వానంగా ఉండేదని చీరాల ప్రజల శ్రేయస్సుకోసం కుందేరులో గుర్రపు డెక్క తొలగించి పారుదల కల్పించామని, కుందేరుకు ఇరువైపుల లైట్లు వేసి ఆధునికరించామన్నారు. చీరాల అభివృద్ధిలో మీ అందరి ఆశీస్సులతో తమవంతు పాత్ర పోషించామని రానున్న ఎన్నికలలో ప్రజలందరు అండగా నిలవాలని కోరారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ సచివాలయంలో ప్రతి పని చేశారని ప్రజల పక్షాన నిలిచిన కరణం వెంకటేష్‌కు మద్దతుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ హ్యాండ్లూమ్ అధినేత దామర్ల శివయ్య, పార్టీ అధ్యక్షులు, వైస్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జిలు, రాష్ట్ర డైరెక్టర్లు, జిల్లా నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యువశక్తిని

మేధాశక్తిగా దేశానికి అందించడమే చంద్రబాబు లక్ష్యం

- వేగేశన నరేంద్రవర్మరాజు

విశాలాంధ్ర - బాపట్ల : యువశక్తిని అద్భుత మేధాశక్తిగా దేశానికి అందించడమే చంద్రబాబు ప్రధాన లక్ష్యమని నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. నియోజకవర్గ యువత, ఉద్యోగ, ఉపాధి కోసం చంద్రబాబు మళ్లీ రావాలనే కార్యక్రమం పట్టణంలోని కమ్మకళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత, విద్యార్థులతో వేగేశన నరేంద్ర వర్మ రాజు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువతేనని, వివిధ ఉద్యోగ, ఉపాధి రంగాలలో వారికి అవకా శాలను కల్పించి యువశక్తిని అద్భుత మేధా శక్తిగా దేశానికి అందించడమే చంద్రబాబు ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అందుకో సమే నిరుద్యోగుల కోసం రూ.20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా, ఉద్యోగం వచ్చేవరకూ నెలకు నిరుద్యోగ భృతిగా రూ.3 వేలు అందిస్తూ వారికి ప్రోత్సహించే దిశగా చంద్రబాబు నాయుడు ప్రణాళికను రూపొందించాలన్నారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ సంకీర్ణ కూటమితో యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కేంద్రంలో మోడీ యువతకు ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నాశన మణికుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ కలయికే ఒక అద్భుతమని రాష్ట్ర ప్రయోజనాలతో పాటు దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కూటమిగా ఏర్పడ్డారన్నారు. యువత భవిష్యత్తుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- భారత్ బచావో వైస్ చైర్మన్ గోపీనాథ్

విశాలాంధ్ర - చీరాల : దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఓటుతో కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని భారత్ బచావో వైస్ చైర్మన్ గోపీనాథ్ అన్నారు. శుక్రవారం చీరాల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఉటుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారత్ బచావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో వైస్ చైర్మన్ గోపీనాథ్, సీతామాలక్ష్మి లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ దేశ ప్రజల సంపదని గుజరాతీ బనీయులైన అంబానీ, అదని, వంటి కార్పోరేట్లకు దోచిపెడుతుందని, ప్రశ్నించిన వారిని జైళ్లలో పెడుతున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీని గద్దె దించాలంటే బీజేపీ మద్దతు పార్టీలను ఓడించాల్సిన అవసరం వుందని, ప్రత్యామ్నాయంగా బలపడుతున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. భిన్న మతాలు, భిన్న ప్రాంతాలు సంస్కృతుల కలయిక భారత దేశమని, ఈ దేశ ప్రజలను కులాల పేరిట మతాల పేరిట బీజేపీ విభజిస్తుందన్నారు. మనుషుల మధ్య వివాదాలు రేపే బీజేపీని సాగనంపాలంటే లౌకిక పార్టీయైన కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, మళ్ళీ బీజేపీ మద్దతు పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గెలవకుండా వుండాలంటే ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీనీ సమర్థించాలన్నారు. యావత్ భారత దేశ సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టిన ఘనత మోదీ కే దక్కుతుందని, మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీ దాని అనుబంధ పార్టీలను ఓడించాలని కోరారు. నవజ్యోతి, రత్నాజీ, భాస్కర రావు, కోట వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ సిటిజన్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే అభివృద్ధి చేస్తా

- ఆమంచి కృష్ణమోహన్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికలలో తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీపీఐ, సీపీఎం పార్టీలు బలపరచిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. స్థానిక ఎన్.వీ.ఎస్.అండ్.ఎస్. జే.ఆర్ కళ్యాణ మండపంలో చీరాల గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందిందన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెడతానన్నారు. సంపత్ నగర్ కాలనీలో ఉన్న మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తులాబందు సురేష్, రవి, స్వామి, షేక్ రఫీ, షేక్ అమీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

60 మంది వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని సోమరాజు పల్లి 17, మూలగుంటపాడు 16, సింగరాయకొండ 3, పాకల 7, శానంపూడి 17 మొత్తం 60 వాలంటర్లు శుక్రవారం నాడు మండల అభివృద్ధి అధికారి నగేష్ కుమార్‌కి రాజీనామా పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న కోసం మేము సిద్ధమంటూ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జగనన్న తోడుగా ఉండాలని ఉద్దేశంతోనే రాజీనామా చేసినట్లు తెలిపారు.